తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

మంగళవారం
12 ఆగస్టు 2025

పేజీలు : 10

Follow :

భూ నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా

# పరిహారం అందించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 11 (జనంసాక్షి)

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు బహిరంగ మార్కెట్ ధరకనుగుణంగా పరిహారం అందించాలని కోరుతూ సోమవారం పేరపల్ల గ్రామం నుంచి నారాయణపేట మండల తాహసిల్దార్ కార్యాలయంకు కాడెద్దులతో పాదయాత్ర ద్వారా చేరుకున్నారు. భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రామరెడ్డి, జిల్లా అధ్యక్షులు మచ్చేందర్, బిఆర్ఎస్ నేతలు అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి, వేపూరు రాములు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ప్రజాపంథా మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, సిఐటియు జిల్లా కార్యదర్శి బల్‌రామ్ నేతృత్వం వహించారు. బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ నియోజక వర్గం లగచర్లలో 20 లక్షలు భువనగిరిలో గంధ మల్ల ప్రాజెక్టులో నిర్వాసితులకు రూ.24 లక్షలు ఎకరాకు రూ.24 లక్షలు అందించగా మాకు మాత్రం కేవలం 14 లక్షల రూపాయలు అందిస్తామని ప్రకటించడం దారుణమని విమర్శించారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే పాలమూరు రైతుకు మేలు జరగాలి కానీ ఆచరణలో అన్యాయమే జరుగు తుందని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.4300 కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వము నిర్వాసితులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లు కేటాయించి భూనిర్వాసి తులను సంతృప్తి పరచవచ్చని తెలిపారు. గత 30 రోజులుగా రిలే దీక్షలు, కలెక్టరేట్ ముట్టడి, మండల కార్యాలయాలు ముట్టడి చేస్తూ భూ నిర్వాసితులు ఆందోళనలో చెస్తు ంటే ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూర మని, ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని వక్తలు డిమాండ్ చేశారు. కాడెద్దులతో పాదయాత్ర వచ్చిన భూ నిర్వాసితులు జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి మీదుగా మండల తహశీల్దార్ కార్యాలయం చేరుకోగా మండల తహశీల్దార్ కార్యాలయం గేటు మూసి ఉండగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మేము ఆఫీస్ దగ్గరికి వచ్చి మిమ్మల్ని కల్సి వినతిపత్రం ఇస్తామని భూనిర్వసితులు కోరగా తాహసిల్దార్ అమరేంద్ర కృష్ణ గేటు దగ్గరకు వచ్చి వినతి పత్రం ఇవ్వాలని కోరగా భూనిర్వసితులు వినలేదు. మీము కార్యాల యం చేరుకొని అందజేస్తామన్నారు. భూ నిర్వాసితులు పెద్దపెట్టున పట్టు పట్టడంతో గేటు తాళం తెరిచి తాసిల్దార్ కార్యాలయం దగ్గరికి చేరుకునేందుకు అవకాశం కల్పించారు. ఆ తర్వాత తాసిల్దార్ కార్యాలయం ముందు కూర్చొని పెద్ద ఎత్తున ధర్నా చేశారు అనంతరం నిర్వాసితుల సమస్యలపై తాసిల్దార్ అమరేంద్ర కృష్ణకు వినతిపత్రం అందజేసారు. భూ రికార్డులలో అనేక తప్పులు ఉన్నాయ వాటిని సరి చేయకుండా కాలువ చెక్కులు అందజేయడం కారణంగా నిజమైన రైతుల నష్టపోతున్నారని అన్నారు. ఇది విన్న తహసిల్దార్ సమస్యను నా దృష్టికి తీసుకొని రండి ఏమన్నా రికార్డుల పరంగా పొరపాటు ఉంటే సరి చేస్తామని తెలిపారు. ధర్నాలో భూ నిర్వాసితుల సంఘం నేతలు ధర్మరాజు గౌడ్, కురువ హనుమ ంతు సింగారం, లక్ష్మీకాంత్ జాజాపూర్, పేరపల్ల భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు భీమప్ప ఆంజనేయులు అంజప్ప హను మంతు, రైతుసంఘం జిల్లా నాయకులు గుండెగొరి దస్తప్ప, బొమ్మనపాడు బాల్ రామ్ ఎస్ఎఫ్ఐ నాయకులు నరహరి పవన్, మల్లేష్, తదితరులతోపాటు 100 మంది రైతులు ఉన్నారు.






# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి బ్యూరో, ఆగస్టు 11 (జనంసాక్షి)

ఆగష్టు 15న జిల్లాలో నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగష్టు 15వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే ందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భ ంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు ఏర్పాట్లపై బాధ్యతలను అప్పగించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖ చూసుకోవాలని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం బాధ్యతలను ఆర్డీవోకు అప్పగించారు. బారికేడింగ్, సౌండ్ సిస్టం, వేదిక ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. ముఖ్య అతిథి ద్వారా ప్రజలకు ఇచ్చే సందేశానికి సంబంధించి వివరాలను స్పీచ్ కాపీ రూపొందించేందుకు సిపిఓకు బాధ్యతలను అప్పగించారు. నిరంతర విద్యుత్ సరఫరా, వేడుకలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు11 (జనంసాక్షి)

ప్రస్తుతం కురు స్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ల వివరాలను రిసెప్షన్‌లో రిజిస్టర్‌ను చూసి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డుకు వెళ్ళి రోజుకు ఎంతమంది చిన్నా రులు ఆస్పత్రిలో చికిత్స పొం దుతున్నారని చిన్న పిల్లల వైద్య నిపుణుడు క్రాంతి కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల కంటే అధికంగా మరి కొన్ని పడకలతో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎంఓ పావని, వైద్యుడు క్రాంతి కిరణ్ కలెక్టర్ కు తెల పగా, స్పందించిన కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలోని 5 పడకలను వినియోగించుకోవాలని సూచించారు. ఆస్పత్రికి అవ సరమైన స్టాఫ్, ఇతర వైద్య పరికరాల జాబితా ఉన్నతాధి కారుల దృష్టిలో ఉందని, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. ఎక్కువగా చిన్న పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని, వైద్యులు అందుబా టులో ఉండి సేవలు అందిం చాలని ఆమె ఆదేశించారు. అయితే ఆస్పత్రికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొంత ఆటంకం ఏర్పడుతోందని ఆర్ఎంవో తెలపగా వెంటనే మరమ్మతు చేయించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆస్పత్రికి జనరేటర్ కూడా మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకరిద్దరు రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు.

**గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ :** మద్దూరు మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగు తున్న గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆ పాఠశాలలోని 8 వ తరగతి గదికి వెళ్ళి అల్పాహారం ఏం ఇచ్చారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల వంటగది కి వెళ్ళి మెనూ బోర్డును పరిశీలించారు. మెనూను క్రమం తప్పకుండా అమలు చేయా లని ప్రిన్సిపల్ కు సూచించా రు. మెస్ కమిటీ విద్యార్థినులతో మాట్లాడారు. రోజు భోజనం ఎలా ఉంటుందని, అంద రూ అల్పాహారం భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుగుతున్నారా? లేదా అని తెలుసుకు న్నారు. పాఠశాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతున్నారా? అని ప్రశ్నించగా, కేవలం ఒక విద్యార్థిని మాత్రమే చిన్నపాటి రుగ్మతతో ఉందని, ప్రస్తుతానికి బాగానే ఉందని ఏఎన్ఎం తెలిపారు. పాఠశాలలో సిక్ రూమ్ ఉందా అని కలెక్టర్ ఆరా తీశారు. ఏది ఏమైనా ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అంద రూ అప్ర మత్తంగా ఉండాలని, కలెక్టర్ సూచి ంచారు. గురు కుల పాఠశాల నిబంధనలు ఎలా ఉన్నా యో చూసి కొత్త భవనంలోకి విద్యార్థినులను మార్చాలని ఆమె సూచించా రు. రెండు వేర్వేరు భవనాలలో ఉండి, అక్కడి నుంచి ఇక్కడికి విద్యార్థినులు వచ్చి వెళ్లి ఇబ్బందులు పడే కంటే ఒకే చోట ఉన్న వేర్వేరు భవనాలలో ఉండటం మంచిదని కలెక్టర్ తెలుపుతూ వీలైనంత త్వరగా కొత్త భవనంలోకి మార్చాలని ఆదేశించారు.



# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 11 జనంసాక్షి :** సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) నూతన జిల్లా కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జర్నలిస్టులు నీతి, నిబద్ధతతో పని చేయాలని ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంపై జిల్లా అధ్యక్షుడు మాధవ రావు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాంను నాయకులు మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు మాధవ రావు, బి రాజు, జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు చీర్ల ఆంజనేయులు, నరసింహారాజు, కోశాధికారి అరుణ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, వనపర్తి టౌన్ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్, యూనియన్ జిల్లా నాయకులు నరేష్ గౌడ్, రంగస్వామి, వార్త శీను, వెంకటేష్ గౌడ్, ధనుష్, గోపాలకృష్ణ, దాచ హరీష్ కుమార్, ముంత రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి గ్రామ యువకుల ఆర్థిక చేయూత

**ఉర్కొండ ఆగస్టు 11(జనం సాక్షి)**
ఆపదలో ఉన్న యువకుడికి అండగా నిలిచిన యువకులను గ్రామస్తులు పలువురు అభినందించారు. మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన ఎండి మౌలాన కుడికాలు పనిచేయకపోవడంతో అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతు ఇంటికి చేరుకున్నాడు. దాంతో బాధితుడు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామ యువకులు తెలుసుకొని 82 వేల రూపాయలను బాధితుడికి అందజేశారు. ఆపద సమయంలో ఆదుకొని అండగా నిలిచి సేవా భావాన్ని చాటుకున్న యువకులను గ్రామస్తులు ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి పార్టీ కాంగ్రెస్

- నిరుపేదలకు అండగా నిలిచిన రేవంత్ రెడ్డి సర్కార్
- పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి ఆగస్ట్ 11(జనం సాక్షి)**
పేదల పక్షపాతి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, నిరుపేదలకు అండగా రేవంత్ రెడ్డి సర్కార్ నిలిస్తున్నారని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం నాడు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. 20 లక్షల తో ప్రాథమిక ఆరోగ్య ఉపక్రేంద్రం భవనం ప్రారంభోత్సవం. 13.5 లక్షలతో మార్చాల జిల్లా పరిషత్ హై స్కూల్లో సైన్స్ ల్యాబ్ అదనపు భవనం ప్రారంభో త్సవం10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు,2 లక్షలతో స్కూల్లో ఐమాక్స్ లైటు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పాత గ్రామ పంచాయతీ దగ్గర కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు పట్టణాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా యని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి కల్వకుర్తి నియోజకవర్గం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని మహిళ పెద్దపీట వేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉందని మహిళ ఉచిత ప్రయాణం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు తీసుకొచ్చి మహిళా కళ్ళలో ఆనందం చూడడమే తమ లక్ష్యమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్, కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం, మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు

**- ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి**



**మక్తల్, ఆగస్టు 11 (జనంసాక్షి)**
మక్తల్ బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్‌తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మక్తల్ బస్టాం డ్, బ్యాంక్‌ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిం దని, బస్టాండ్‌లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్ప డుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి, అమౌంట్ డిపా జిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కోరారు. మక్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు నరేష్, తిరుపతి పాల్గొన్నారు.

# కోనేరును పరిశీలించిన అధికారులు, నాయకులు



**మక్తల్, ఆగస్టు 11(జనంసాక్షి)**
పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి కోనేరును ఆలయ వంశపారం పర్యకర్త ప్రాణేశాచారి, అధికారులు నాయకులు సోమవారం పరిశీలించారు. రాబోయే జాతరలోపు కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ఏఈ నాగశివ, కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, ఎ.రవి కుమార్ లతో కలిసి పరిశీలించారు. అతి త్వరలో కోనేరు సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. దీంతోపాటు ఆలయం ముందు వర్షపు నీరు ఆగుతుండటంతో శాశ్వత పరిష్కారం దిశగా నేషనల్ హైవే సిబ్బంది తో కలిసి అనుసంధానించి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ, గుర్లపల్లి భీంరెడ్డి, మందుల నరేందర్, కల్లూరి గోవర్ధన్, అశోక్ గౌడ్ ఆలయ సిబ్బంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ

**ఘనంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జన్మదిన వేడుకలు**




**మక్తల్, ఆగస్టు 11(జనంసాక్షి)**
లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ అశోక్ సహకారంతో తొలుత లయన్స్ క్లబ్ భవనంలో కేక్ కట్ చేసి గవర్నర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలో బాలింతలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీతోపాటు, ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కర్ని స్వామి, ఎ.రవి కుమార్, అనుగొండ శ్రీనివాసులు, కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్,డీవీ చారి, అంబాదాస్ రావు, నరేందర్, మఠం వాదిరాజ్, డాక్టర్ మణికంఠ గౌడ్, వాకిటి రమేశ్, డాక్టర్ రాజేష్ గౌడ్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బృంగి ఆనంద్ కుమార్ తల్లోజు ఆచారికి క్షమాపణలు చెప్పాలి

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్
- కల్వకుర్తి మున్సిపల్ బిజెపి పార్టీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి




**కల్వకుర్తి ఆగస్ట్ 11 (జనం సాక్షి)**
ఈనెల ఆరో తారీఖున కల్వకుర్తి పట్టణంలో జరిగిన బిజెపి ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీల హామీని ప్రజల సాక్షిగా నిలదీ యడంతో రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని భయాందోళనలకు గురై కంగుతిన్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ కుమార్ 45 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండా ఒకే అజెండాతో పని చేస్తున్న ఉద్యమనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పోరాటాల సూర్యుడు తల్లోజు ఆచారిని ఆరుసార్లు ఓడిపోయావని బీసీ కమిషన్ మెంబర్‌గా పనిచేసి రుణాలు తేలేదని కించపరచడం దారుణం అని వెంటనే క్షమాపణలు చెప్పాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగలి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి మున్సిపల్ బిజెపి పార్టీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు కల్వకుర్తిలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆచారి ఆరుసార్లు ఓడిపోయాడని అంటున్న నువ్వు ఒక్కసారి వెనుక తిరిగి నీ వీపు నువ్వు చూసుకో మొదటిసారి కాటన్ మిల్ ఎలక్షన్లలో చిత్తరంజన్ దాసు కాళ్లు పట్టుకొని గెలిచావు గుర్తులేదా అని అన్నారు. 6సార్లు పార్టీలు మారిన చరిత్ర మీదన్నారు. కల్వకుర్తి మున్సిపల్ బిజెపి పార్టీ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించిన బిజెపి పార్టీ ఎదుగు దలను భరించలేకనే కుట్రతో ఆనంద్ కుమార్ మాట్లాడుతున్నాడని మాకు అర్థమవుతుంది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్య క్షులు గన్నోజు బాబిదేవ్ సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్,నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పాలకూర్ల రవి గౌడ్, సురేందర్ గౌడ్, గుండోజు గంగాధర్, నాప శివ,కొల్లూరు శ్రీధర్,తగుళ్ల వెంకటేష్ యాదవ్, లక్ష్మీ నరసింహ, సాయి,తోడేటి అరవింద్ రెడ్డి, వాకిటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మేడం మా పాఠశాల దుస్థితి చూడండి..

**శిథిలావస్థ పాఠశాలను తొలగించి నూతన భవనం నిర్మించండి**

**నాగులపల్లి గ్రామ ప్రజలు కలెక్టర్ ప్రావీణ్యకు వినతి**



**సంగారెడ్డి, ఆగస్టు 11( జనం సాక్షి )**
కలెక్టర్ మేడం మా పాఠశాల దుస్థితి చూసి నూతన పాఠశాల భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని నాగులపల్లి గ్రామస్తులు సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా సదాశివపేట మండలంలోని నాగులపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకొని విద్యార్థులు చదువుకోలేదు పరిస్థితి నెలకొందని వెంటనే పాఠశాల నూతన భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులు భయంతో పాఠశాల కు వస్తున్నారని, కనీసం టాయిలెట్ సౌకర్యం లేదని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య వెంటనే స్పందించి , జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్ల లను పిలిచి నాగులపల్లి పాఠశాలకు సంబంధించి త్వరలో నివేదిక అందచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామస్తులు రాజు, పద్మారావు, శివనంద్ గౌడ్, నగేష్, షఫీ,ప్రతాప్ గౌడ్ ,మల్లేశం,ప్రసన్న కుమార్, దుర్గారాజ్ ,గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన

- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి
- మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి



**కౌడిపల్లి ఆగస్టు 11,(జనంసాక్షి)**
మండల కేంద్రమైన కౌడిపల్లిలో చేనేత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి మహేశ్వర ఆలయం శంకుస్థాపన కార్యక్రమం సోమ వారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు ఉమాశంకర్ శర్మ పౌరోహిత్యంలో సాలె దుర్గమణి, శ్రీనివాస్ దంపతులు నవగ్రహ పూజ, వాస్తు పూజ శంకుస్థాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు తీర్థప్రసాదాలు అందింజేసీ చాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, దుర్గా రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్న చిన్నం రెడ్డి, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేకల జయరాం, రాష్ట్ర కార్యదర్శి పద్మనాభం, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిసికే నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, మెడికల్ అసోసి యేషన్ మండల అధ్యక్షులు మంగల్ పర్తి సందీప్, జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, పోల జనార్ధన్, పోల ప్రభాకర్, బొడ్డు పెంటయ్య, పోల నవీన్,మంత్రి కృష్ణ,ఆంజనేయులు,భీమేష్, శ్రీనివాస్, శ్యాంకు మార్, వెంకటేశం,శంకరయ్య, రమేష్,యాదగిరి,నరేందర్, వీరేశం,పుండరికం గౌడ్, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం,మల్లేశం,ఉడుత రాజు,జగన్, సంగమే శ్వర్, నర్సింలు,రమేష్ గౌడ్,ఎండి రసూల్,గౌస్ పాషా,రఫిక్ పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 11 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదు దారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరిం చేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13న సైన్స్ మేళ

**- తూప్రాన్ సమీకృత హాస్టల్ భవనంలో మేళ**

**- మండల విద్యాశాఖాధికారి పర్వతి సత్యనారాయణ**



**తూప్రాన్, ఆగస్టు, 11( జనం సాక్షి):**
ఈనెల 13 ఉన్న సైన్స్ మేల నిర్వహించనున్నట్లు ఎంఈఓ సత్య నారాయణ తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తూప్రాన్ మండలంలో ఈ నెల 13వ తేదీ బుధవారం రోజున ఉదయం 9.00 గంటల నుండి బాలుర సమీకృత వసతి గృహం తూప్రాన్ నందు బోధనాభ్యసన సామగ్రి మేళా నిర్వహించుకోవటానికి నిర్ణయించినట్లు తూప్రాన్ మండల విద్యాశాఖ అధికారి పర్వతి సత్యనారాయణ తెలిపారు. ఉపాధ్యాయులందరు విద్యాశాఖ జారీ చేసిన సూచనలను అనుసరిస్తూ, తూప్రాన్ మండలాన్ని అగ్రగామిగా నిలబెట్టుటకు ప్రతీ ఒక్కరు కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ క్రింది సూచనలను ప్రతీ ఒక్కరు పాటించాలని సూచించారు. బోధనాభ్యసన సామాగ్రి మేళా విద్యార్థులలో ఉన్న ఉన్న ప్రతిభను ప్రదర్శించటానికి వచ్చిన అవకాశంగా భావించాలన్నారు. ప్రతీ ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాల నుండి బోధనాభ్యసన సామాగ్రి మేళలో విధిగా పాల్గొనాలని అన్నారు. బోధనాభ్యసన మేళాను ఫలప్రదంగా విజయవంతం చేయుట కు భాగస్వాముల కావాలని ఎంఇఓ పిలుపునిచ్చారు.

## రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి

**కల్హేర్ ఆగస్టు 11 (జనం సాక్షి)**
కల్హేర్ మండల వివిధ గ్రామాల అర్హులైన రైతుల రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంతోష ఏఈఓ కోరారు. జూన్ 5 నుంచి, 2025 వరకు కొత్త పట్టాదారులు పాస్ పుస్తకం ఉన్న రైతులు, 59 ఏండ్లకు తక్కువ వయసు ఉన్న పట్టాదార్ మాత్రమే సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారుల వద్ద దరఖాస్తులను చేసుకోమ న్నారు. కావలసిన పత్రాలను పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, పాటు నామిని ఆధార్ కార్డ్ దరఖాస్తు చేసుకోమన్నారు.



## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**బిజినేపల్లి ఆగస్టు 11 జనం సాక్షి**
మండల కేంద్రానికి చెందిన గుణ మోని తిరుపతయ్య, ఐల మోని మల్లేష్ అనారోగ్యాలతో సోమవారం ఉదయం మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ మండల రైతు సమితి అధ్యక్షులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజే శారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాల స్వామి, కావలి అంజి, మండల్ మైనార్టీ నాయకులు ఎండీ గఫూర్, పార్టీ టౌన్ అధ్యక్షులు మంగలి కృష్ణయ్య, సాకాలి శ్రీను టౌన్ యూత్ అధ్యక్షులు బేక్కరి శివ, మంగి కురపయ్య , మండల్ మైనార్టీ యూత్ నాయకుడు మహమ్మద్ ఆరిఫ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్నిద్ధకు ఘన సన్మానం



**సంగారెడ్డి, ఆగస్టు 11( జనం సాక్షి)**
మునిపల్లి మండలం మల్లికార్జున పల్లి గ్రామానికి చెందిన స్నిద్ధ ఇటీవల టీఎస్పీఎస్సి ద్వారా నిర్వహి ంచిన పరీక్షలో ఉత్తీర్ణురాలై రవాణా శాఖలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్‌గా ఉద్యోగంలో నియమితులైన సందర్భంగా వారి నివాసంలో కురుమ సంఘం నాయకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయి కుమార్, మునిపల్లి తాజా మాజీ జడ్పిటిసి పైతర మీనాక్షి ఆధ్వర్యంలో సోమవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కురుమ సంఘం నాయకులు, టీచర్స్ యూనియన్ నాయకులు లక్ష్మయ్య, సింగీతం కృష్ణయ్య, పెద్ద లోడి శ్రీనివాస్, బుర్ర సురేష్ ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**మల్దకల్ ఆగస్టు 11 (జనంసాక్షి)**
మండల కేంద్రం చెందిన జయలక్ష్మి (26) చికిత్స పొందుతూ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ తెలిపారు. గత నెల 26వ తేదీన గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోగా చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త నరసింహులు భార్యను మందలించడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది. పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్ తెలిపారు.

## వడ్డేపల్లి ఏపీఎంగా ఎల్లప్ప

**మానవపాడు, ఆగస్టు 11 (జనం సాక్షి )**
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం..వడ్డేపల్లి మండల మహిళా సమైక్య కార్యాలయంలో సోమవారం నూతన ఏపీఎంగా ఎల్లప్ప బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపిఎం మహేష్ అడ్డాకుల మండలానికి బదిలీ కావడంతో, ఈయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఏపీఎం ఎల్లప్ప మాట్లాడుతూ.. మహిళలకు రుణాలు ఇప్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లప్ప అన్నారు. అనంతరం వివోఏలు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసిలు చిట్టెమ్మ, ప్రకాష్, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.




# మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి నీకు లేదు

### చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు పెద్ద చీటర్ - సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్

**సిద్ధిపేట బ్యూరో ఆగస్టు 11 (జనంసాక్షి )**
అత్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు అని అతను ఒక పెద్ద చీటర్ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆలకుంట మహేందర్ ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి సాకి ఆనంద్ మార్క సతీష్ కలీముద్దీన్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ వచ్చి చేసిన లాభం ఏమీ లేదు అని కానీ పార్టీలో మాత్రం కుంపటి పెట్టారు అని అన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్ద పెద్ద వ్యాపారస్తులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడని అన్నారు. విషయం కాస్త మైనంపల్లి హన్మంతరావు కు తెలియడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు అని అన్నారు. మరో 2. 3 రోజుల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలియడంతో ముందుగా చీటర్ చక్రధర్ గౌడ్ రాజీనామా డ్రామా చేశాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు ఎవరైనా సభ్యత్వం ఇచ్చారా అని దొంగ లాగా వచ్చి దొంగ లాగే వెళ్లిపోయావు అని అన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తానని నమ్మించి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి కుటుంబం మొత్తం డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉండొద్దు అని అందరినీ కలుపుకుంటూ పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు అని అన్నారు. పూటకు ఒక పార్టీ మారుతున్న చీటర్




చక్రధర్ గౌడ్ ఏ పార్టీ కూడా సరిగ్గా పనిచేయలేదని బీఆర్ఎస్‌కు ఎమ్మెల్యే హరీష్ రావుకు కోవర్టు లాగా పనిచేశారని అన్నారు. నేర చరిత్ర కలిగిన నువ్వు మనసున్న మా మంచి నాయకుడు మైనంపల్లి హన్మంతరావుపై నిందలు మోపడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టానికి లోబడే పోలీసులు పనిచేస్తారు అని ఆ విషయం కూడా తెలియని అవివేకి అని నోటికి వచ్చినట్లుగా ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావును కాదు కదా కార్యకర్తను విమర్శించే స్థాయి నీకు లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు అని బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఢిల్లీకి వెళ్లి పోరాడితే అంత బూటకం అనడానికి నీరో ఎలా వచ్చింది అని అన్నారు. నేరాలు చేసిన నీపై కేసులు ఉంటే ఆ కేసులు కొట్టివేయించాలని మైనంపల్లి హన్మంతరావు ప్రాధేయపడింది మర్చిపోయావా అని అన్నారు. మా నాయకుడు ఆలకుంట మహేందర్ సర్వే నంబరు 2000లోని స్థలానికి వెళ్లి కాంపౌండ్ వాల్ కూల్చివేస్తే ఆయన తల్లిగారు వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది అని కోర్టు ఎలా తీర్పు ఇస్తే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. నీ లాగా నేర చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరు కూడా లేరని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు, పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం జాగ్రత్త కబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి గంప మహేందర్ రావు దేవులపల్లి మార్గ సతీష్ గౌడ్ యాదగిరి కౌన్సిలర్ సాకి ఆనంద్ ఆలకుంట మహేందర్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్. ఖలీముద్దీన్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ హర్షద్ బాబు సంతోషా. వహాబ్ అజ్మత్ సాయి ప్రతాప్ రజిని కవిత సన తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి విద్యాసంస్థల బంద్ ను మినీ సకలజనుల సమ్మెగా ప్రభుత్వం గుర్తించాలి

### - జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్

**చేర్యాల(జనంసాక్షి) ఆగష్టు 11 :**
నేటి విద్యాసంస్థల బంద్ ను రాష్ట్ర ప్రభుత్వం మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల అస్తిత్వం ఉనికి, ఆత్మగౌరవం కోసం జరిగే పోరాటంలో భాగంగా నేడు మంగళవారం జరిగే విద్యాసంస్థల బంద్ లో దాదాపు ప్రత్యక్షంగా 15,000 వేలా మంది విద్యార్థులు, పరోక్షంగా దాదాపు 11వందల మంది ఉపాధ్యాయులు, 115 పాఠశాలలు, ప్రైమరీ, హైస్కూల్, గురుకుల, మోడల్, కస్తూరిబా, జూనియల్, డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ లో పాల్గొననున్నాయని, పరోక్షంగా 30వేల మంది తల్లిదండ్రులు భాగస్వాములు అవుతున్నారని కావున ప్రభుత్వం తక్షణమే ఈ బందును మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా నలిగిపోతున్నటువంటి చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత జాప్యం చేయకుండా ప్రజల ఆకాంక్షలు



నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో అధికార పార్టీకి మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపె బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాలమోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్,నంగి కనకయ్య, కర్రె నర్సిరెడ్డి, లింగంపల్లి బాబు, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో యూరియా దొరకక అవస్థలు పడుతున్న రైతులు

### - బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్

**నంగునూరు ఆగస్టు 11 (జనం సాక్షి) :** ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు యూరియా దొరకగా అవస్థలు పడతా ఉన్నారని బిజెపి ఎస్సి మో ర్చ జిల్లా కార్యదర్శి ముక్కా అనిల్ అన్నారు. నంగునూరు మండలం రాజగోపాల్పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను చాలా అవస్థల గురి చేస్తుందని యూరియా దొరకక రైతులు వ్యవసాయ కేంద్రం వద్ద లైన్ లో నిలబడి చాలా అవస్థలు గురవుతున్నారని ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు తీవ్ర అన్యాయం గురి చేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని లేకుంటే బిజెపి పక్షాన మేము పెద్ద ఎత్తున రైతుల పక్షాన కొట్లాడం జరుగుతుందని డిమాండ్ చేశారు. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబిసి జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టు హేయమైన చర్య

**రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీల**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 11 (జనంసాక్షి)**
దొంగ ఓట్ల తొలగింపుపై గళమెత్తి పూర్తిస్థాయిలో నిరూపించి వాటిని తొలగించాలని నేడు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం హేయమైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ, కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన బిజెపి వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారని, రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బిజెపి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబైతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేసి నేడు ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం హేయమైన చర్యఅని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఖండించారు. బీసీ వ్యతిరేక పార్టీ బీజేపీ బిసి బిల్లుకు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇలాంటి అరెస్ట్‌లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని తెలిపారు. ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని, అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ప్రజాప్రతినిధుల ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించామన్నారు. వచ్చిన వినతులలో ఎక్కువగా అవసరాల కోసమే వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పది ఏళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని అన్నారు. హైడ్రాపై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో రాష్ట్ర పూర్వక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# గుడిసె లేని గ్రామాలే ప్రభుత్వ లక్ష్యం

**- ఏఎంసీ డైరెక్టర్ బండారి కనకయ్య**
**- రాంపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ**



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 11 :**
గుడిసె లేని గ్రామాలే కాంగ్రెస్ లక్ష్యమని చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ. గుడిసె లేని గ్రామాలే లక్ష్యమని అన్నారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మతో నెరవేరుతుందని పేర్కొన్నారు. నిబంధనల మేరకు నిర్మించుకుంటే బిల్లులు వస్తాయని తెలిపారు. ప్రజాప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షాలకు మెనిఫెస్టోలో లేని సన్నబియ్యాన్ని అందజేయడం చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, జనగామ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే కాంగ్రెస్ ధ్యేయమని కనకయ్య తెలిపారు. మండల అధికారులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకోవాలని కోరారు. లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. రాంపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద నియమించేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి బండారి కనకయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్,కురుమ సంఘం మండల అధ్యక్షులు శేవల్ల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ శెట్టే ఓజయ్య,శెట్టే కొమురయ్య,బండారి సిద్దయ్య, బీరయ్య, బోప్పనపల్లి బాలేష్, బండారి శ్రీనివాస్, బోప్పనపల్లి కిష్టయ్య, బండారి చంద్రయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, కుర్మ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

**- చేనేత సహకార సంఘంఅధ్యక్షులు చింత రాజు**

**సదాశివపేట ఆగస్టు11(జనం సాక్షి)**
ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చేనేత సహకార సంఘంలో శ్రీ ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింత రాజు అన్నారు. పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేనేతసహకార సంఘం అధ్యక్షులు చింతరాజు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వివరాల ప్రకారం 15 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం10 గంటల నుండి 3 గంటల వరకు శ్రీ ఆద్య మల్టీస్పెషల్టి డాక్టర్లు రవీంద్రనాథ్ న్యూరో సర్జన్, డాక్టర్ అభినవ్ రెడ్డి జనరల్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, జి భరత్ ఎమర్జెన్సీ పిజేషన్, డాక్టర్ హరీష్ రెడ్డి వారి వైద్యబృందంచే బీపీ, షుగర్, వైరల్ జ్వరం మొదలైన వాటికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





## చార్టర్డ్ అకౌంటెంట్‌ను సన్మానించిన మాజీ మంత్రి

**వనపర్తి,ఆగస్టు11(జనంసాక్షి):**
ఇటీవలే చార్టర్డ్ అకౌంటెంట్ పూర్తిచేసిన పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన చవ్వ రాములు కుమారుడు లోకేష్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలోని తన స్వగృహంలో శాలువాతో సన్మానించి అభినందించారు. లోకేష్ ఎక్కడెక్కడ విద్యభ్యాసం చేశారని, మాజీ మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మున్ముందు కూడా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగత్ పల్లి బిఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్,గట్టు యాదవ్,జోహెబ్ హుస్సేన్, సుఖేందర్ రెడ్డి, గౌడ నాయక్, సేనాపతి ,భాస్కర్ యాదవ్,ఖాజా,రాకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గాలిగోపురం నిర్మాణానికి భూమి పూజ





**మిడ్జిల్ ఆగస్టు 11 (జనం సాక్షి)**
మీనాంబరం గ్రామంలో శ్రీ పరుష వేధీశ్వర స్వామి దేవాలయ గాలిగోపుర నిర్మాణానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి భూమి పూజ చేశారు. సోమవారం మండలంలోని మీనాంబరం గ్రామంలో ఉన్న ప్రాచీన ప్రసిద్ధి చెందిన శ్రీ పరుష వేదిశ్వర స్వామి దేవాలయం గాలిగోపుర నిర్మాణం భూమి పూజకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్వకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ గాలిగోపురం నిర్మాణానికి భూమి పూజ చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి,నాయకులు గోపాల్, శివప్రసాద్, రమేష్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 5 రూపాయలు భోజనం క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే.

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 11(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 5 రూపాయలు భోజనం క్యాంటీన్ ను ఎమ్మెల్యే సందర్శించి భోజనము ప్రజలకు వడ్డించారు. అదేవిధంగా ప్రజలతో భోజనం ఎలా ఉందని విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ శ్రీను ముదిరాజ్,షుకుర్ నాయకులు నాగేంద్ర యాదవ్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ పరుష వేదీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

- గాలిగోపురం భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, ఆగస్టు 11 (జనంసాక్షి):** జడ్చర్ల మండలంలోని మీనాంబర గ్రామంలో ఉన్న ప్రాచీన శ్రీ పరుష వేదీశ్వర స్వామి దేవా లయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. శ్రీ పరుష వేదీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా గాలిగోపురం (ముఖద్వారం) నిర్మాణానికి సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శ్రీ పరుష వేదీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, గాలిగోపురం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృ తిక వారసత్వానికి ప్రతీకలని, నియోజ కవర్గంలో ఉన్న ప్రతీ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బోడ గోపాల్, సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శివ్వంపేట ఆగస్ట్ 11 జనంసాక్షి:** వినియోగదారులకు, రైతులకు తెలియజేయునది ఏమనగా ఈ నెల 12 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మనోహరాబాద్ లోని 132 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతులు కారణంగా త్రీఫేస్ సప్లై నిలిపివేయబడుతుందని శివ్వంపేట విద్యుత్ శాఖ ఏఈ రాకేష్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయానికి సం బంధించిన వివరాలను తెలిపారు. మండల పరిధిలోని సికింద్లాపూర్, గోమారం, చండీ, శభాష్ పల్లి గ్రామాలలోని 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ లకు త్రీఫేస్ సరఫరా నిలిపివేయబడుతుంది కాబట్టి ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని రైతులు, వినియోగదారులు తమకు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ విజ్ఞప్తి చేశారు.

## శంకరలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

- వైభవంగా జల్లిబిందే, పల్లకి సేవ ఊరేగింపు



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** శ్రావణ మూడో సోమవారం సందర్భంగా తెలంగాణ సరిహద్దు కర్నాటక రాష్ట్రం, గుర్మిట్కల్ నియోజకవర్గ పరిధిలోని ఇడ్లూర్‌లో వెలసిన శ్రీ శంకరలింగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం కొట్టే బసవేశ్వర ఆలయం నుంచి పురాతన శంకరలింగేశ్వర స్వామి ఆలయం వరకు జల్లిబిందే, పల్లకి సేవ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా యువకులు పొలం మట్టితో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అలాగే భక్తులు భజనలు చేస్తు నందికోల సేవ నిర్వహించారు. ఆలయానికి చేరిన స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు గంపలో నైవేద్యాలు తీసుకెళ్లి శంకరలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రావణ మూడో సోమవారం సంవత్సరానికి ఒకసారి నిర్వహించే జల్లిబిందే, పల్లకి సేవ కార్యక్రమాలకు ఇరు రాష్ట్రాల నుంచి భక్తులు తరలి రావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఇటు ఇడ్లూర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



# మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి టౌన్ ఆగస్టు 11 జనంసాక్షి:** దొంగ ఓట్లను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుందని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విమర్శించారు. వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి ఆదేశానుసారం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత గౌరవ రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధిని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు. ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకుల పై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే 'తపస్' లక్ష్యం

- జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా



**కృష్ణ, ఆగస్టు 11 (జనం సాక్షి):** నిరంతరం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ పని చేస్తుందని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. కృష్ణ, మాగనూరు మండలం పాఠశాలల్లోని సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సభ్యత్వ అభియాన్‌లో భాగంగా మాగనూర్, ముడుమాల్,హిందూపూర్ కృష్ణ, కోట్పూర్, గుడెబల్లూర్, నేరేడుగామ్, వర్కూర్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాగనూర్, కృష్ణ మండల అధ్యక్ష కార్యదర్శులు బాబు రెడ్డి, రామ్మోహన్, నర్మద, రమేష్, గౌరవ అధ్యక్షులు నర్సింలు మండల సహాయ కార్యదర్శి మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్క రించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచ రాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థ పై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తిం చాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రతి సోమ వారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీ లించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిం చాలని తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాల ని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదు లను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వ యంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్ష ణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వ ర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.



# అధ్వాన్న స్థితిలో పాఠశాల భవనం

పాఠశాలలో నిలిచినా వర్షం నీళ్లు

పాఠశాలను తొలగించండి

ప్రధానోపాధ్యాయుడు గంగాధర్

**కృష్ణ, ఆగస్టు 11(జనం సాక్షి):** కృష్ణ మండలం గురుజాల్ ప్రభుత్వ పాఠశాల అధ్వాన్న స్థితికి చేరుకుంది. గత నాలుగు, ఐదు రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులులలో నీరు నిలిచిపోయాయి. తరగతులు నిర్వహించడం ఇబ్బందిగా మారిందని, విద్యార్థు లు ఇబ్బం దులు పడుతున్నారని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గంగాధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్ష కాలం వస్తే చాలు పాఠశాలలోకి నీరు చేరి తరగ తుల నిర్వహించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నా మని అన్నారు. పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు 61మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాల బిల్డింగ్‌పై కప్పు ఎప్పుడు కూలుతుందో తెలియదు అనే భయాందోళనలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉన్నామని అన్నారు. ఉన్న ఒక్క పాఠశాల గదిలో 1 నుండి 5 తరగతులు నిర్వహి స్తు న్నామని అలాగే ఆఫీస్ రూమ్ కూడా అదే రూమ్లో పెట్టుకున్నామని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మండల విద్యాశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇట్టి పాత బిల్డింగును కూల్చి వేసి నూతన బిల్డింగ్ మంజూరు చేయుటకు అధికారులు కృషి చేయాలని అన్నారు.



### చలించిన కలెక్టర్ తక్షణ స్పందన..

# వృద్ధురాలికి స్వాంతన..



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** "కొడుకు కోడలు ఉన్నా....నిరాదరణకు గురై నడవలేని స్థితిలో ఓ వృద్ధు రాలు తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరడానికి కలెక్టరేట్‌కు వచ్చి పడుతున్న ఇబ్బందిని కళ్ళారా చూసిన జిల్లా పాలనాధికారిని చలించి పోయారు.తక్షణం స్పందించారు. వృద్ధురాలి దీనస్థితిని విని పాలనా ధికారి చలించారు. వృద్ధురాలి బాగోగులు చూడని ఆమె కొడుకుపై చర్యకు ఉపక్రమించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో ప్రతీ వారం మాదిరిగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజావాణి గదిలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అయితే నారాయణ పేట పట్టణానికి చెందిన రుక్మిణి (54) అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో తన ఇద్దరు కూతుర్ల సాయంతో కలెక్టరేట్ మెట్లు ఎక్కడానికి ఎంతో ప్రయాస పడుతోంది. ఉదయం మద్దూరు సీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసి అప్పుడే కలెక్టరేట్‌కు వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన వాహనంలో నుంచే వృద్ధురాలు రుక్మిణి మెట్లు ఎక్కడానికి పడుతున్న ఇబ్బందిని చూసి వెంటనే తన వాహనం దిగి నేరుగా స్వయంగా తానే రుక్మిణి వద్దకు వెళ్ళి ఆమె సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. తన కొడుకు, కోడలు తనను చూసుకోవడం లేదని, చనిపోయిన తన భర్త ఉద్యోగం పొందిన కొడుకు తనకు తిండి పెట్టడం లేదని, కోడలు సైతం సూటి పోటీ మాట్లాడుతోందని, నడవలేని ( షుగర్, నడుం సంబంధిత వ్యాధి వల్ల) తనను ఇక్కడే అత్తగారింట్లో ఉంటున్న తన పెద్ద కూతురు వద్ద తన కొడు కు వదిలి వెళ్ళాడని, ఎలాగైనా తనకు న్యాయం చేసి ఆదుకోవాలని వృద్ధురాలు రుక్మిణి కలెక్టర్‌తో మొర పెట్టుకుంది. వెంటనే స్పందిం చిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ వృద్ధు రాలి కోసం వీల్ చైర్ తెప్పించి తక్షణ రక్షణ కోసం పట్టణంలోని సఖీ కేంద్రంలో రుక్మిణిని చేర్పించి, రుక్మిణి కొడుకు పై తగిన చర్య తీసుకునేందుకు ఆర్డీఓ రామచందర్‌ను విచారణకు ఆదేశించింది.



## ప్రభుత్వ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చెపడతాం

**- మాజీ రాష్ట్ర మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, బి ఆర్టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్**

**సిద్దిపేట బ్యూరో ఆగస్టు 11(జనంసాక్షి) :** సిద్ధిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని, లేకపోతే బీఆర్టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని మాజీ రాష్ట్ర మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, బీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు, జిల్లా అధ్యక్షుడు అరవింద్ లు డిమాండ్ చేశారు. సోమవారం సిద్ధిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ వైపు సౌకర్యాల లేమితో పాటు మందులు కూడా లభించడం లేదని, మరో వైపు 5 నెలలుగా వివిధ కేటగిరిలో పని చేస్తున్న 96 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు రావడం లేదన్నారు. జీతాలు రాక ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎంతో అవస్థలు పడుతున్నారని, వెంటనే జిల్లా ఇంఛార్జ్ మంత్రి వివేక్, ఉమ్మడి జిల్లాకు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు చొరవ తీసుకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మరో రెండు వారాల్లో వారందరికీ జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉండి ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి 90% పనులు పూర్తయ్యాయని, మరో 10 శాతం పనులు కూడా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ నాయకులు శోభన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీకి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీస్ సిస్టర్స్

**సంగారెడ్డి, ఆగస్టు 11 (జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ కేంద్రం సిస్టర్స్ అన్నపూర్ణ, రాధిక, జగదీష్‌లు జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్రను, కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యను ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్‌ను కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.


## మోడల్ హౌస్ కలెక్టర్ పరిశీలన



**పాపన్నపేట, ఆగస్టు 11 (జనంసాక్షి) :**
పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయంను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం సందర్శించారు. భూ భారతి దరఖాస్తులను పరిశీలించారు.ఎన్ని అర్జీలు పరిష్కరించారు,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు.క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను సిబ్బందికీ అడిగి తెలుసుకున్నారు.తగు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇల్లు (మోడల్ హౌస్) నమూనా భవనాన్ని పరిశీలించి,త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

**- శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి విష్ణు రాజు**






**నర్సాపూర్ ఆగస్టు 1(జనం సాక్షి)**
ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు సోషల్ మీడియా అయిన ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ ట్విట్టర్ వంటి వాటికి దూరంగా ఉండాలని ఏది నిజమైన విషయం తెలుసుకొని తద్వారా ఇతరులకు మెసేజ్ పంపించాలని అప్పుడే మంచి ఆలోచనలకు బంగారు బాట వేస్తుందని విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కెవి విష్ణు రాజు అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన 29వ నూతన ఇంజనీరింగ్ విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీ విష్ణురాజు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సోషల్ మీడియాకు చాలా దూరంగా చదువులకు దగ్గరగా మంచి పుస్తకాలు చదవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం పుస్తకాలను చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, టిఎల్ఎన్ సురేష్, ఏవో సతీష్, చంద్ర రవి కిరణ్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత దుకాణ సముదాయాలు తొలగించండి

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య**




**జడ్చర్ల, ఆగస్టు 11 (జనంసాక్షి):**
జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా రెండు వైపుల ఉన్న ఖాళీ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలను తొలగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమవారం జడ్చర్ల తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో తాహాసిల్దార్ నర్సింగ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు దుకాణ సముదాయాలను ఏర్పాటు చేసి అది వాళ్ళ సొంత అడ్డలుగా ఎక్కువ డబ్బులకు అద్దెకిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ఇప్పుడు ఉన్న దుకాణ సముదాయం 167వ జాతీయ రహదారికి దగ్గరగా ఉండడంతో దుకాణ సముదాయాల ముందు నిలుపుతున్న వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ఎంపీడీవో కార్యాలయ కార్యకలాపాలకు ఆటంకంగా ఉన్న దుకాణ సముదాయాలను తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

**శివ్వంపేట ఆగస్ట్ 11 జనంసాక్షి :**
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో దొంగతానాలను, అలాగే నేరాలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం శివ్వంపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లో పలు నేరాలకు సంబంధించిన రికార్డులని పరిశీలించారు. అలాగే సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న గణేష్ నవరాత్రుల బందోబస్తుపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం గురించి ఆదేశాలు ఇచ్చారు. అలాగే పోలీస్ స్టేషన్లో సీసీ రోడ్డు నిర్మించిన ఎస్ఐ మధుకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పి నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, ఎస్ఐ మధుకర్ రెడ్డి ఇతర కిందిస్థాయి పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## హుండీ ఆదాయం రూ. 26.59 లక్షలు



**పాపన్నపేట, ఆగస్టు 11 (జనంసాక్షి) :**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. గడిచిన 46 రోజులకు గాను సోమవారం గోకుల్ ఫంక్షన్ హాల్ లో ఆలయ హుండీ లను లెక్కింపు చేపట్టగా రూ. 26.59.009 నగదు, 31 గ్రాముల మిశ్రమ బంగారం,650 గ్రాముల మిశ్రమ వెండి సమకూరుందని ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. ఈసందర్భంగా దేవాదాయ శాఖ ప్రత్యేక అధికారి సులోచన,వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలివానకు జూలపల్లి గ్రామంలో 4 మేకలు మృతి

**- అప్పుచేసి మేకలు కొన్న ప్రభుత్వం ఆదుకోవాలి**

**మహమ్మదాబాద్ ఆగస్టు 11 (జనంసాక్షి) :** మండల పరిధిలో జూలపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారిజమున కురిసిన గాలివానకు పశువుల కోటుం కూలి నాలుగు మేకలు మృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలంలో చోటుచేసుకుంది. జూలపల్లి గ్రామానికి చెందిన, కొత్తూలబాద్ మంజుల అప్పుచేసి మేకలు కొన్నది.వాటిని సాగుకుంటూ కుటుం బాన్ని



పోషించుకుంటున్నది. ఇదే తరుణంలో రోజు మాదిరిగా ఆమె మేకలు మేపి పొలం దగ్గర రేకుల కోటంలో మేకలను కట్టేసి ఇంటికి వచ్చారు. సోమవారం భారీగా కురిసిన గాలివానకు పశువుల కొట్టం కూలిపోయి అక్కడికక్కడే 6 మేకలు మృతి చెందాయి.మిగతా 15 మేకలు తీవ్ర గాయాలపాల య్యాయి. మృతి చెందిన ఆరు మేకలు విలువ సుమారు 80వేల రూపాయలు ఉండొచ్చని స్థానికులు తెలిపారు. తమని ఆదుకోవాలని,ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రంలో స్థానిక సంస్థల నిర్వీర్యం

**- ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ కుండా నిర్వీర్యం చేసిందని దాంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయి ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అభి వృద్ధి కుంటుపడి సమస్యలు పేరుకుపోయనీ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత రావ డంతో ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతామన్న భయంతో బిసి రిజర్వేషన్ల సాకుతో ఎన్నికల వాయిదా వేస్తూ వస్తున్నదని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని విమర్శించారు. మొదట చేప ట్టిన గణనలో ముస్లిం మైనా ర్టీల సంఖ్య ఎలా తగ్గిందని, క్రైస్తవులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. దీనిని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేం దుకుభయప డుతున్నదని తేటతెల్లం అవుతున్నదని విమర్శించారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్‌కు పరాభవం తప్ప దని హెచ్చరించారు. బిజెపి గెలుపు ఖాయ మని ధీమా వ్యక్తంచేశారు.

# అంతర్జాతీయ క్రీడల్లో మెరిసిన వనపర్తి జిల్లా పోలీసు ఆణిముత్యం

**- బంగారు పతకాలు సాధించిన హెడ్ కానిస్టేబుల్ సన్మానించిన ఎస్పీ**

**- ప్రతిభ ఉన్న క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తాం : జిల్లా ఎస్పీరావుల గిరిధర్**



**వనపర్తి క్రైమ్ ఆగస్టు 11 (జనంసాక్షి)** ప్రతిభ గల పోలీసు క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహిస్తామని ,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలలో జులై నెలలో అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ మీట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి జిల్లా చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణారావు ఎఆర్ హెచ్‌సి -2077 2 బంగారు పతకాలను సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆయనను పూలమాల శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తమ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను, వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా, నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి క్రీడాలలో పాల్గొనడానికి అనుమతిస్తూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, పసుపుల కృష్ణారావు అమెరికాలో గోల్డ్ మెడల్ సాధించాడు. వివరాల్లోకి వెళితే.. జిల్లా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పసుపుల కృష్ణా రావు హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ పోలీసు వాటర్ స్పోర్ట్స్ విభాగానికి కోచ్ గా ఉన్నాడు.అమెరికా అలబామాలో నిర్వహించిన వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ స్పోర్ట్స్ విభాగం తరపున ఇండోర్ రోయింగ్ గేమ్ 50 సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్ సాధించాడు.ఈ ఆటలో 80 దేశాల నుంచి 8500మంది పాల్గొనగా పసుపుల కృష్ణారావు గోల్డ్మెడల్ సాధించాడు. బంగారు పతకం సాధించిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించి,దేశానికి, రాష్ట్రానికి, వనపర్తి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎస్పీ ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బీ ఎస్సై, తిరుపతి రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాఘవేంద్ర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న విద్వాన్ అనిల్ దేశాయి

**నారాయణపేట ఆగస్టు 11( జనం సాక్షి):** పేటలో హరిదాసుల సంకీర్తనలతో గోపాల కార్యక్రమంలో రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు.ఘనంగా రాఘవేంద్ర స్వామి మధ్యారాధనోత్సవాలు నారాయణపేట శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో సోమవారం శ్రీ రాఘవేంద్ర స్వామి మధ్యారాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతం, నిర్మాల్యం, విశేష పంచామృత అభిషేకం, అలంకరణ, అలంకార పంక్తి, మహా నైవేద్యం, భజన, పల్లకి సేవా తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిదాసుల సంకీర్తనల తో పళ్ళా పురవీధుల గుండా గోపాల కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా గణపతి, అనంతశయన స్వామి, అంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి విద్వాన్ అనిల్ దేశాయి ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తూ రాఘవేంద్ర స్వామిని కొలిచిన వారికి కష్టాలు పరిహారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరిలో దైవ చింతన పెంపొందాలన్నారు. సన్మార్గంలో నడువాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నర్సింహచారి, రాఘవేంద్ర సేవా సమితి సభ్యులు రఘుప్రేమ్, భీంషేన్ రావు, శ్రీపాద్, శేషు, శ్రీనివాస కొల్లూరు, నర్సింహ, నారాయణరావు, అనంతరావు, సితా రామరావు, మంజునాథ్ జోషి, గోపినాథ్, రవీంద్ర చారి, దీపక్, రాఘవేంద్ర, ప్రభంజన్, గురురాజ్, ధరణిధర్, ప్రసాద్, శ్రీనివాస్ రావు, మూర్తి,వేణు, లక్ష్మీశోభాన భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# గురుకులాల సరుకుల టెండర్లు పాత విధానంలోనే కొనసాగాలి

**ప్రజావాణిలో పిర్యాదు చేసిన టెండర్ దారులు**

**వనపర్తి బ్యూరో ఆగస్టు 11 జనంసాక్షి** 2025-2026 విద్య సంవత్సరానికి కూరగాయలు, కోడిగుడ్లు మటన్ ప్రొవిజన్స్ సరఫరాలో ప్రభుత్వం కొత్త విధానం అనుసరిస్తుండడంతో సోమవారం టెండర్ దారులు ప్రజావాణిలో కలెక్టర్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గురుకులలో కష్ట నష్టాలకు ఓర్చుకొని అన్ని రకాల సరుకులు అందజేశామని చెప్పారు. ఇప్పటికి ఇంకా నాలుగు నెలల నుండి మాకు ఎటువంటి బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త టెండర్లో సరికొత్త నియామలు పెట్టి మమ్మల్ని తప్పించాలని ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. కొత్త టెండర్ విధానం మార్చుట, టెండర్లో అధిక ఈ యం డి మార్చుట, పాట టెండర్ విధానం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 4 గంటల నుండి కాకుండా 6 గంటల వరకు కాకుండా యధావిధిగా గత సంవత్సరం విదంగా సరుకులు తీసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త టెండర్లో కోడిగుడ్ల టెండర్ మార్చి పాట టెండర్ విధానం కొనసాగించాలని కోరారు. పాత టెండర్ విధానాన్ని అనుసరించే వరకు నేటి నుండి అన్ని గురుకులాలలో కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, చికెన్, మటన్, ప్రొవిజన్స్, క్యాటరింగ్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెండర్ దారులు రామాంజనేయులు, చందు తదితరులు పాల్గొన్నారు.



# 14న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**నారాయణపేట అగస్టు 11 (జనం సాక్షి) :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14న స్థానిక శ్రీ సత్యనారాయణ కమాన్ దగ్గర ఉన్న ఉప విద్యుత్ కేంద్రంలో గురువారం ఉదయం 10:30 గంట ల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ విని యోగ దారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిం చనున్నట్లు సూపరింటెం డెంట్ ఇంజనీర్ (ఎస్.ఈ.) టి. వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రసెల్ ఫోరం -1 సి.జీ.ఎం., మెంబర్ ఫైనాన్స్ శ్రీ. రామాంజ నాయక్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్.కె.కె. శ్రీ. వెంకట హైదరాబాద్ వారి నేతృత్వంలో నిర్వహి స్తారని స్థానిక ఎస్.ఈ. పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ ఏర్పడే అంతరాయాల తో పాటు, సరఫరాలో ఏర్పడే హెచ్చు తగ్గులను ఈ వినియోగదారుల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఈ. తెలిపారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం తదితర అంశా లపై ఈ వినియోగదారుల పరిష్కార వేదికలో నారా యణపేట జిల్లా విద్యుత్ వినియోగదా రులు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ట్రాన్స్ ఫార్మర్‌ల మార్పిడి, విద్యుత్ పరమైన ఏ సమస్య ఉన్న ఈ వేదికలో వినియోగదారులు ఫిర్యాదు చేయాలంటే తమ ఆధార్ కార్డు కరెంట్ బిల్లు రసీదు ప్రతి వినియోగ దారుడు తమ వెంట తీసుకుని రాగలరని ఎస్.ఈ. వెంకటరమణ కోరారు. ఈ అవకా శాన్ని నారాయణపేట జిల్లా మక్తల్, కోస్గి, నారాయణపేట సబ్ డివిజన్ పరిధిలోని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పాటలు పాడుతూ జోరుగా వరినాట్లు

**తెరిపిచ్చిన వర్షాలు..అన్నదాతల ఉరుకులు పరుగులు**

**నిండుకుండలా సుంకేసుల జలాశయం**

**ఆనందంలో ఆయకట్టు రైతాంగం**



**రాజోలి, ఆగస్టు 11 (జనంసాక్షి) :** దేశానికి పట్టేడు అన్నం పేట్టే రైతన్న పంటల సాగులో నిమగ్నమయ్యారు. రాజోలి మండలంలో వరిసాగు జోరుగా కొనసాగుతోంది. గత కొన్నిరోజుల క్రింద వర్షాలు కురవడంతో సుంకేసుల జలాశయానికి, వాగులు వంకలతో పాటు బోరు బావుల కింద ముమ్మరంగా అన్నదాతలు వరినాట్లు వేస్తున్నారు. ఇప్పటికే నార్లు పోసి నాట్లు పెడుతున్న రైతులు కొందరైతే, నారును ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్న రైతులు మరికొందరు. బురద పొలాలను ట్రాక్టర్లు, ఎద్దులతో దున్ని కరిగట్టు చేస్తున్నారు. తెల్లవారింది మొదలు పొద్దుపోయే వరకు పొలాల వద్ద రైతుల సందడి కనిపిస్తున్నది. వేలాది మంది రైతులు సమయం వృథా చేయకుండా వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా గడుపుతున్నారు. మం డలంలోని పచ్చర్ల, మానుదొడ్డి, తూర్పు గార్ల పాడు, చిన్న ధన్వాడ, పడమటి గార్లపాడు, పెద్ద ధన్వడ, రాజోలి గ్రామాలల్లో వరినాట్లతో పంట పొలాలు పచ్చదనం పరుచుకున్నాయి. ఎకరానికి నాటు వేసేందుకు ఆయా గ్రామాల్లో రూ.6,500 వరకు కూలీ ఇస్తున్నట్టు చెబుతున్నారు. కూలీ డబ్బుల కంటే మించి అవసరమైతే గుత్తకు ఎక్కువ డబ్బులు మాట్లాడుకొని వడి వడిగా వేగంగా పని చేస్తూ చీకటిపడే వరకు నాట్లు వేసే పనిలో నిమగ్న మవుతున్నారు. రాజోలి మండలం వ్యాప్తంగా 9,300 ఎకరాల్లో పంటలు సాగు చేసే అవకాశమున్నట్లు మండల వ్యవసాయధికారి సురేఖ ఓ ప్రకటనలో తెలిపారు.



సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 11( జనం సాక్షి)
నులిపురుగుల నివారనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే)ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. నులి పురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11న నేషనల్ డి వార్మింగ్ డే)ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుండి 19 సంవత్సరాల వయసులోపు వారందరికీ నులి పురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో సోమవారం నాడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల, మండల విద్యాధికారి, పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### నులిపురుగులను ఆల్బెండజోల్ మాత్రలతో నలిపేద్దాం



మానవపాడు, ఆగస్టు 11 (జనం సాక్షి )
మానవపాడు మండల కేంద్రంలో, కస్తూర్బా గాంధీ బాలికలు హై స్కూల్ నందు సోమవారం జూలై 11 వ తేదీ నేషనల్ డివార్మింగ్ డే ఈ సందర్భంగా మానవపాడు లో ఉన్న అన్ని స్కూల్లో యందు అంగన్వాడి సెంటర్ల యందు, పాఠశాలల యందు ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నది అందులో భాగంగా.. మెడికల్ ఆఫీసర్ మరియు మండల అధికారి, కేజీబీవీ స్కూళ్లలో దాదాపు 270 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమా మానస మాట్లాడారు. కార్యక్రమంలో తాసిల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ, ఎఎస్ఐ, కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమా మానస, ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్స్ హేలేన్, చంద్రన్న, అక్కమ్మ,అబేదుల్ల, ఏఎన్ఎం జయమ్మ పాల్గొన్నారు.

### నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

మొగుడంపల్లి, ఆగష్టు 11(జనం సాక్షి ):



# ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి వేయాలి

నులిపురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ మక్సూద్ అన్నారు. మొగుడంపల్లి మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు. మండల వైద్యాధికారి సింఫోనియా, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్,వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### జాతీయ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



మల్దకల్ ఆగస్టు 11(జనంసాక్షి)
మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు,అంగన్వాడి సెంటర్‌లో గల ఒకటి నుండి 19 సంవత్సరాల వరకు గల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ సరఫరా చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల విద్యాధికారి సురేష్, సిహెచ్ఓ వెంకట స్వామి, సూపర్వైజర్ శ్రీధర్, సుజాత,ఆశ వర్కర్ నరసమ్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- ప్రిన్సిపల్ రాజేష్ కుమార్**




నారాయణపేట ఆగస్ట్ 11(జనం సాక్షి):
ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతామని ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని శ్రీ హంసవాహిని స్కూల్లో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ దేవి కిష్టారెడ్డి, ఆశ కార్యకర్త రేణుకా, ఉపాధ్యాయులు నమ్రత, విజయ, అమల, షమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

### నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



మాగనూర్ (జనం సాక్షి)
మండలంలో సోమవారం వైద్య అధికారులు విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. జాతీయ నూలి పురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు మరో మూడు ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం మండల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నూలి పురుగుల మాత్ర ల పంపిణీ చేశారు. డాక్టర్లు అప్రోచ్, నాగజ్యోతి, తేజస్విని ,ఏఎన్ఎం సుధా ,ఆశ కార్యకర్తలు సరిత, కృష్ణవేణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



### నులిపురుగులను నివారిద్దాం

**రాజోలి, ఆగస్టు 11 (జనంసాక్షి) :** నులిపురుగులను నివారిద్దామని పంచాయతీ కార్యదర్శి వీరేష్ పిలుపునిచ్చారు. రాజోలి మండలంలోని మానుదొడ్డిలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల దినోత్సవానికి పంచాయతీ కార్యదర్శి వీరేష్, ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఆరోగ్యవంతమైన పిల్లల కోసం 1 నుంచి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలు నులిపురుగుల మాత్రలను తప్పకుండా వేసుకోవాలన్నారు. నులి పురుగుల బారిన పడిన పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో బాధపడుతుంటారన్నారు. శారీరక, మానసిక అభివృద్ధి మందగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, మధుసూదన్, మహేష్, రాముడు, వెంకటేశ్వరి, ఏఎన్ఎం కిష్టమ్మ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నులిపురుగుల మాత్రలు తప్పకుండా వేయించాలి



మహ్మదాబాద్ ఆగస్టు 11 (జనంసాక్షి ) :
ప్రతి విద్యార్థులు నూలి పురుగుల మాత్రలు వాడాలని,వైద్య అధికారి బిందురణి తెలిపారు. నులిపురుగుల నివారణ దినోత్సవంని పురస్కరించుకొని సోమవారం మండల పరిధిలోని అన్ని అంగన్వాడ కేంద్రాలలో ప్రైవేట్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు విద్యార్థులకు ఆల్ బెండంజోల్ మాత్రలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నులిపురుగుల మాత్రలు తప్పకుండా వాడాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ హన్మంత్,సూపర్ వైజర్ మన్సూర్, ఏఎన్ఎం, కొొండమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



చిన్నశంకరంపేట ఆగస్టు11 (జనం సాక్షి)
మండలంలోని అంగన్వాడి కస్తూర్బాగాంధీ విద్యాలయంలోని విద్యార్థులకు వైద్యాధికారిని సాయి సింధు మాత్రలు పంపిణీచేశారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు అర్బెండజోల్ మాత్రలు పాఠశాలల్లో మాత్రమే పిల్లలకు ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో ఇంటికి ఇవ్వరాదని పేర్కొన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి ఈనెల 18వ తేదీన వారికోసం ప్రత్యేకంగా నివారణ మాత్రలు ఇస్తానని తెలిపారు.పాఠశాలల నుండి ఒక నోడల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి సాయి సింధు, నాగరాణి, ప్రిన్సిపాల్ గీత తో పాటు తదితరులు పాల్గొన్నారు

# రైతు బీమా దరఖాస్తుకు గ్రీన్ సిగ్నల్

**- చేర్యాల మండల వ్యవసాయ అధికారి పులి బోగేశ్వర్**



**చేర్యాల ఆగష్టు 11, (జనంసాక్షి) :** అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చేర్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి పులి బోగేశ్వర్ సూచించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025 జూన్ 5వ తేదీ నాటికి భూ భారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన వచ్చిన పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని, గతంలో ఎవరైనా రైతు చేయించుకోని రైతులు రైతు యొక్క పుట్టిన తేదీ 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007వరకు జన్మించి ఉండాలన్నారు. 18సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. రైతు బీమా దరఖాస్తుకు అప్లికేషన్ ఫామ్, పట్టా పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆదర్, జత చేసి రైతు బీమా దరఖాస్తు చేసుకోవలన్నారు. ఈ అవకాశం ఈనెల 13న చివరి గడువు ఉన్నట్లు పేర్కొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేయండి : ఏవో

**పాపన్నపేట, ఆగస్టు 11 (జనంసాక్షి) :**
జూన్ 5 వ తేదీ లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి నాగమాధురి సూచించారు. 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు దీనికి అర్హులన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం,రైతు ఆధార్ కార్డు,నామినీ ఆధార్ కార్డు సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు .

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**- గోపాల్ పేట్, ఎదుల మండలాల వ్యవసాయ విస్తరణాధికారిని కరుణశ్రీ**

**రేవల్లి, ఆగస్టు 11 (జనంసాక్షి) :** కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని గోపాల్ పేట్, ఏదుల మండలాల వ్యవసాయ విస్తరణాధికారిని కరుణ శ్రీ తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో కూడిన దరఖాస్తు ఫారాన్ని 13 వ తేదీ 12 గంటలలోపు సమర్పించాలన్నారు. ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.





# ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం

## - ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 11( జనం సాక్షి)**

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులకు న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణ పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# తెలంగాణ టీచర్స్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం




**సంగారెడ్డి, ఆగస్టు 11 (జనం సాక్షి) :**

తెలంగాణ టీచర్స్ యూనియన్ కంది మండల శాఖ ఎన్నికలు కంది మండలంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ కంది మండల శాఖ అధ్యక్షులు గా ఎంపీపీ ఎస్ బ్యాతోల్ పాఠశాల ఉపాధ్యాయులు తుల్జరామ్, ప్రదాన కార్యదర్శిగా జెడ్పిహెచ్ఎస్ మామిడిపల్లి పారశాల ఉపాధ్యాయులు కులకర్ణి అరుణ్ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు భారంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో వున్నా 5 డిఎలను చెల్లించాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు పార దర్శకంగా నిర్వహించాలని, హెల్త్ కార్డ్స్ మంజూరు చెయ్యాలని, విద్యోగులకు ఉపాధ్యాయులకు మెరుగైమ పిఆర్సి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేజీబీవీ ఎస్ ఓ, సి ఆర్ టి, మోడల్ స్కూల్ వున్న టీచర్స్ కు వెంటమే బకాయి పడిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి శెట్టి రవికుమార్, జిల్లా సహా అధ్యక్షులు బి.యన్ రాజు, కృష్ణ, అరుణ్, తుల్జారాం , తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం రూపు రేఖలు మార్చే దిశగా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ , ఆగస్టు 11 ( జనం సాక్షి ):** భవిత కేంద్రం రూపు రేఖలు మార్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పక్కన ఉన్న భవితా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్‌తో కలిసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. ముందుగా భవిత కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న ఫిజియో థెరపీ, సౌకర్యాలను నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ పిల్లల్లో సామర్థ్యాలు పెంచేందుకు భవిత కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనంతరం 14 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న చేపట్టిన మౌలిక సదుపాయాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యచరణ ప్రణాళిక టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించి సంబంధిత వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ భవితా కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత స్వభావాన్ని చాటుకున్న జిల్లా కలెక్టర్

## - ప్రజావాణి హాలులో దివ్యాంగు ర్యాలీతో
## - రాఖీ కట్టించుకుని సోదర భావాన్ని తెలిపిన కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 11 (జనం సాక్షి):** ప్రజావాణి హాలు నందు ప్రజా సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అదే సందర్భంలో దివ్యాంగురాలు తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరులో నెలకొన్న సమస్యలను కలెక్టర్కు మొరపెట్టుకున్నారు, వెంటనే కలెక్టర్ స్పందించి నిబంధనలు అర్హతలు పరిశీలించాలని డిఎల్‌పిఓను ఆదేశించారు. అనంతరం దివ్యాంగురాలు కలెక్టర్‌కు రాఖీ కట్టాలని వచ్చిన వికలాంగ సోదరీమణులను చూసి చేలించిన కలెక్టర్ వెంటనే కుర్చీలోంచి లేచి వచ్చి రాఖీ కట్టించుకున్నారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోదరీ సోదరీమణుల అనుబంధాలను ప్రేమానురాగాలను పంచుకోవడానికి రాఖీ పండుగ అద్దం పడుతుందని ప్రేమ, ఆప్యాయత అనేది చాటి చెప్పడానికి వైకల్యం అనేది అడ్డు రాదని , ఇది ప్రతి ఒక్కరి హృదయాల్లో పది కాలాలపాటు పదిలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల అధ్యక్షుడిగా జి. మల్లారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**తూప్రాన్, ఆగస్టు, 11( జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ అధ్యక్షులుగా జి మల్లారెడ్డి ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అబ్జర్వర్ జగదీష్ చంద్ర ,కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. తూప్రాన్ అధ్యక్ష పదవికి జి. మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి, పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ముఖ్యంగా పెన్షన్ల మంజూరి, పెంపు కోసం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల శాఖ ఎన్నికలు సోమవారం ఆ శాఖ భవనంలో ఎన్నికల అధికారి గాలి కుమార్, ఎన్నికల అబ్జర్ వర్ శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తూప్రాన్ మండల అధ్యక్షులుగా జి. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఎస్సై విద్యాసాగర్, ఫైనాన్స్ సెక్రెటరీ గా జి.నాగభూషణం, అసోసియేట్ ప్రెసిడెంట్ గా శంకరంపేట రాములు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గా ఆర్.బిక్షపతి గౌడ్, ఉమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట గా మాజీ జెడ్పీటీసీ నాయిని అండాలమ్మ, సంయుక్త కార్యదర్శి గా ఎం.వి. మధుసూదన్ రావు, ఆర్గనైజింగ్ సెకరేటరిగా .ఉమారాణి, ప్రచార కార్యదర్శి గా మల్లయ్య లను లాంఛనంగా యూనియన్ నియమ నిబంధనలు ప్రకారం నామినేషన్ పత్రాలు సమర్పించగా ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ దాఖలు కాగా నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గాలి కుమార్ ప్రకటించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జీ.మల్లారెడ్డి, ఎస్.విద్యాసాగర్, జీ.నాగభూషణం, ఎస్.రాములు, అర్.బిక్షపతి, నాయిని అండాలమ్మ, ఎం.వి.మధుసూదన్ రావు, ఎన్.ఉమారాణి, జీ. మల్లయ్య, జె. జగదయ్య, కాసుల కిష్టయ్య సార్, పి.రామకృష్ణయ్య, రఘుపతి రెడ్డి, ఎన్.ముత్యాలు, నరసింహారెడ్డి, ఎన్.గోపాల్ రెడ్డి, భీమరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారం వెలకట్టలేనిది

## - ఎంఈవో బుచ్చానాయక్



**శివ్వంపేట ఆగస్ట్ 11 జనంసాక్షి:** దాతల సహకారం వెలకట్టలేనిదని మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ పేర్కొన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలో ఎదుల్లాపూర్, గూడూర్ గ్రామాల ప్రాథమిక పాఠశాలలకు సోమవారం ఎంఈవో సమక్షంలో జిఎంఆర్ ఫౌండేషన్ సంస్థ వారు బ్లూటూత్ సౌండ్ బాక్స్, అలాగే స్పీకర్ ను అందజేశారు. ఈ సంధర్భంగా ఎంఈవో మాట్లాడుతూ జిఎంఆర్ ఫౌండేషన్ వారి సామాజిక సేవా కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని, గత సంవత్సరం నుండి వారు మన శివంపేట మండలంలో అనేక ప్రభుత్వ పాఠశాలలకు, సామగ్రి అందించారని వారి సేవలను ఆయన కొనియాడారు. ఇక ముందు మిగతా పాఠశాలలకు వారి సహకారం ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆతర్వాత జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందు ముందు తమ సంస్థ సహకారం తప్పకుండా అందిస్తామని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంశీ, మాధురి, అలాగే ఉపాధ్యాయులు అన్నపూర్ణ, అరుణ, సురేఖ, రేణుక లతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అచ్చంపేట నూతన మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభం

## హాజరైన రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ , కర్మాగారాలు, గనులు, శాఖల మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి





**అచ్చంపేట ఆగస్టు 11 (జనం సాక్షి)**
పట్టణంలో 3 కోట్ల రూపాయల ఖర్చుతో అత్యధిక అంగులతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ల తో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖల మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మునిసిపల్ సేవలు అందించేందుకు ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోని అత్యంత సుందరమైన భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇలాంటి మున్సిపాలిటీ భవనాన్ని ఎక్కడ చూడలేదని మంత్రి తెలిపారు. ఇంతటి గొప్ప భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ నిర్మాణానికి ప్రత్యేక కృషి చేయడంతోనే భవనం సుందరంగా రూపుదిద్దుకుందని మంత్రి ఎమ్మెల్యేను అభినందించారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, పట్టణాలు గ్రామాల అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సకాలంలో తొలగింపు, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరాలో వ్యత్యాసాలు లేకుండా చూసేలా సంబంధిత శాఖల అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి నివాసానికి శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కాలువలు, డ్రెయిన్‌లు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్య పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన మున్సిపల్ కౌన్సిలర్లకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, కార్మికులు, తదితర వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఇవి సామాజిక, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నాయని మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు. ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా పేదలకు 5 లక్షలతో ఒక్కో ఇంటిని నిర్మిస్తున్నాం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున పేద ప్రజల సొంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వం సహకారం చేస్తుందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎ క్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్దికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఇన్చార్జి ఎస్పీ రావుల గిరిధర్, మున్సిపల్ చైర్మన్ జి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నారింజ వాగులో వ్యక్తి గల్లంతు

**ఝరాసంగం,ఆగస్టు 11(జనం సాక్షి):** మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామ శివారులో గల నారింజ వాగులో వ్యక్తి పడి గల్లంతైనా సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోండ్ల భాస్కర్(45) గంగాపూజ కోసం వాగు వద్దకు వెళ్లాడు. ఈ క్రామంలోనే కాలు జారి వాగులో పడి గల్లంతు కావడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి, ఫైర్ సిబ్బంది, పోలీసులు, గాలింపు బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని శోధ చర్యలు ప్రారంభించారు. రాత్రివేళ వరకు గాలింపు కొనసాగించినప్పటికీ భాస్కర్ జాడ తెలియలేదని అధికారులు తెలిపారు.

## సలఖ్ పూర్ పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



**చేర్యాల/మద్దూరు (జనంసాక్షి) ఆగస్టు 11 :**
**సిద్దిపేట** జిల్లా మద్దూరు మండలం సలాఖపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ లో చదువుకున్న పూర్వ విద్యార్థుల సహకారంతో దాదాపు 65 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి బియ్య రమేష్ మాట్లాడుతూ.. చదువుకున్న ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరించిన పూర్వ విద్యార్థులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎల్లవేళలా సహకారం అందజేస్తారని, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకుంటా మని చెప్పారు. ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో స్థిరపడి ఉన్నత స్థానాలలో ఉన్నారని మీరు కూడా అదే స్థాయికి చేరుకోవాలని, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించి తల్లి దండ్రులకు, పాఠశాలకు సలాఖపూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేష్మ శౌకత్, ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించండి

### - ఏఐఏడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు జగన్

**జడ్చర్ల, ఆగస్టు 11 (జనంసాక్షి):**
జడ్చర్ల మండలం బూరుగుపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. జగన్ డిమాండ్ చేశారు. బూరుగుపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శశిధర్ కు ప్రజల సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఎక్కడికక్కడ పేరుకు పోయావని, ముఖ్యంగా గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, వీధిలైట్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యాదయ్య, స్వామి, రామచంద్రమ్మ, నాగరాజు, మహేష్, పరుశురాం, వెంకటేష్, పోచమ్మ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు బీమా పథకం నమోదు చేసుకోవాలి



**మల్దకల్ ఆగస్టు 11 (జనంసాక్షి)**
రైతులందరూ రైతు బీమా నమోదును18-59 సంవత్సరాలు వయస్సు కలిగి, గతంలో రైతు బీమా చేసుకోని రైతులు గతంలో భీమా చేసుకున్న రైతులు ఏవైనా సవరణలు ఉంటే చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా చేయించుకోవాలిని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కాజాపాషా, రాహుల్ పైలెట్,కిషోర్,భాస్కర్,సుజాత తదితరులు పాల్గొన్నారు.